# పెరుమాళ్ళపురం – ప్రభుత్వ డిగ్రీ కళాశాల గేయం

సరస్వతీ.. నమస్తుభ్యం!

వరదే ... కామరూపిణీ...

విద్యారంభం కరిష్యామి...

సిద్ధిర్భవతు మే సదా...!

పల్లవి:

పెరుమాళ్ళపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాది..

ప్రగతి పథంలో జగతిని నడిపే యువతకిది పునాది..

గగనాలను చుంబించే కలలకు స్వేచ్ఛా వారధి..

భవ్యభారతం నిర్మాణానికి నైపుణ్య సారధి..!

**చరణం-1:**

పాడి పంటలే మా ధనమై – సాగర సంపద ఇంధనమై..

వ్యవసాయమే మా జీవనమై – మధుర పాకములతో ఘనమై..

సుందరమగు మా పురములో – చదువుల తల్లికి మకుటమై..!

విద్యాబుద్ధులు నేర్పించే సద్గురువుల ప్రాంగణము...!

చరణం-2:

బంగరు భవితను అందించే ఈ ప్రతిభా మూర్తికి జేజేలు...!

అందరు ఒకటని భావించే ఈ సమతా స్ఫూర్తికి జేజేలు...!

విలువల సంపదనందించే ఈ సుగుణ ప్రదాతకు జేజేలు...!

విజయపథములో నడిపించే మా కళాశాలకు జేజేలు...!

**రచన: నూజిళ్ళ శ్రీనివాస్, రాజమహేంద్రవరం- Mobile: 9440836041; Whatsapp: 7981862200**